మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా మార్చండి..

**బాలానగర్‌ను మున్సిపాలిటీ చేయండి**

**సీఎం రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి**



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల,అక్టోబరు 27 ప్రభాతవార్త :** జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు సీఎంను కలిసిన అనిరుధ్‌రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్‌ను మున్సిపాలిటీగా మార్చాలని కూడా కోరారు. సీఎంను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్లకు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్లకు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44వ నంబర్, 167వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు. ఈ విషయంగా సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటి వేస్తామని, ఆ కమిటి పరిశలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయంగా సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటి వేస్తామి, ఆ కమిటి పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయంగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్‌ను మున్సిపాలిటీని మార్చాలని కూడా సీఎంను అనిరుధ్‌రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్‌తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్‌రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతంలోని బాలానగర్, నందారం, గండీడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.


## సిపిఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్**



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** సిపిఆర్ హృదయ శ్వాసకోశ పునరుజ్జావ చర్య కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సిపిఆర్ శిక్షణను సద్వినియోగం చేసుని గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణుల బృందంచే సిపిఆర్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకవ్యక్తి గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియనే సిపిఆర్ అని ఆమె తెలిపారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం ఇదని, తక్షణ హృదయాశ్వాసకోశ పునరుజ్జీవన చర్య ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చున్నారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా మెదడుకు, ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తాన్ని ప్రసారం చేయడానికి చాలా అసమర్థంగా కొట్టుకున్నప్పుడు, గుండె ఆగిపోయినప్పుడు ఇది ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయపడుతుందని ప్రజలతో మమేకమై ఉండే అధికారులు పోలీసు ఉద్యోగులు, సిబ్బంది సిపిఆర్ శిక్షణ తీసుకుని తమ చుట్టుపక్కలలో ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఈ ప్రక్రియ ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిపిఆర్ అనేది అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లే లోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సిపిఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని, ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేము, నిత్యం పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని ఎక్కడైనా ఆపద వస్తే వెంటనే వెళ్లేది పోలీసులు తర్వాత (108) డాక్టర్లని కావున ప్రతి ఒక్కరు సిపిఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని సూచించారు.



సిపిఆర్ శిక్షణకు హాజరైన పోలీస్ అధికారులు

## తాటికొండ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్..

**భూత్పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి-44నుంచి తాటికొండ,గాజులపేట మీదుగా ఈ రొడ్డు మహబూబ్‌నగర్ వరకు బీటి రొడ్డు పనులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తాటికొండ బీటీ రొడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# సోమశిల అందాలు చూసొద్దాం..





- సోమశిల టు శ్రీశైలం ప్యాకేజ్
- కనువిందు చేసే లాంచీ ప్రయాణం..
- కట్టిపడేసే కృష్ణమ్మ అందం..
- నవంబర్ 2నుంచి ప్రయాణించే అవకాశం
- ఆన్‌లైన్‌లో బుకింగ్స్ సదుపాయం



సోమశిల నదీ ఒడ్డున కార్టేజీలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27, ప్రభాతవార్త:** చుట్టూ కొండా కోనలు..ఎటు చూసినా కృష్ణమ్మ పరవళ్లు..తాకుతున్నట్లు కనువిందు చేసే అలలు..చల్లని స్వచ్ఛమైన గాలి..లాంచి ప్రయాణం ఇవన్నీ సోమశిల కృష్ణమ్మ సొంతం. సోమశిలలో కృష్ణమ్మ అందాలు ఇట్టే కట్టిపేస్తాయి. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే ప్రాంతం. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల క్షేత్రం ప్రకృతి రమణీయత నడుమ విరాజిల్లుతున్నది. ఇంతటి పుణ్యక్షేత్రం నుంచి నదీ మీదుగా లాంచిలో సుమారు 6గంటలు ప్రయాణించడం అంటేనే ఆ అనుభూతి తలుచుకుంటనే ఎంతో ఆనందంతోపాటు ఆహ్లాదాన్నిస్తుంది. లాంచి ప్రయాణా నికి సంబంధించిన ప్యాకేజీలను రాష్ట్ర పర్యాటక శాఖ సిద్ధం చేసింది.

**లాంచి ప్రయాణం..**

సోమశిల నుంచి కృష్ణానదిలో లాంచి ప్రయాణం చేస్తూ శ్రీశైలం చేరుకోవచ్చు. పర్యాటకుల కోసం అధికారులు లాంచీలను సిద్ధం చేశారు. ఈనెల 26(శనివారం) నుంచి ఆన్‌లైన్‌లో బుకింగ్స్ ప్రారంభం చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినా అలల తీవ్రత ఎక్కువగా ఉన్నందునా బుకింగ్స్ నిలిపివేశారు.నవంబర్ 2నుంచి తిరిగి లాంచి ప్రయాణం ప్రారంభించేందుకు పర్యాటక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సోమశిల నుంచి ఉదయం బయలుదేరితే సుమారు ఆరు గంటలు ప్రయాణించిన అనంతరం శ్రీశైలం చేరుకుంటారు. అక్కడే వారికి వసతి సౌకర్యం కూడా కల్పిస్తారు. లాంచి భోజన సౌకర్యంతోపాటు స్నాక్స్ కూడా అందజేశారు. ఇందుకు పిల్లలకు, పెద్దలకు. ఏసీ లాంచి, సింగిల్ వన్ వే జర్నీ ఇలా విభాగాల వారీగా చార్జీలు ఉంటాయి.

**ప్యాకేజీలు ఇలా..**

సోమశిల నుంచి శ్రీశైలం లాంచి ప్రయాణానికి వివిధ రకాల ప్యాకేజీలను పర్యాటక శాక సిద్ధం చేసింది. సుమారు 120మంది ప్రయాణించే లాంచి డబుల్ డెక్కర్ తరహాలో ఉంటుంది. ప్రయాణానికి పెద్దలకు రూ.3వేలు, చిన్నారులకు రూ.2400 ధర నిర్ణయించారు. ఏసీ లాంచీలో ప్రయాణానికి సంబంధించి పిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా టికెట్ ధరలు నిర్ణయించారు. సింగిల్ జర్నీ వన్ వేకు పెద్దలకు రూ.2వేలు, పిల్లలకు రూ.1600 రానుపోను ప్రయాణానికి సంబంధించి పెద్దలకు రూ.3వేలు, పిల్లలకు రూ.2400గా నిర్ణయించారు. అయితే రేపటి నుంచి ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభం కానుండగా అలల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా బుక్సింగ్స్ వారం రోజులపాటు పోస్ట్‌పోన్ చేశారు. నవంబర్ 2నుంచి తిరిగి ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్ బుకింగ్స్‌కు సంబంధించి తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

**ఎలా వెళ్లాలి..**

హైదరాబాద్ నుంచి సోమశిలకు సుమారు 180కి.మీ. దూరం ఉంటుంది. హైదరాబాద్‌నుంచి వచ్చేవారు ఎంజీబీఎస్‌నుంచి కొల్లాపూర్‌కు నేరుగా ఆర్టీసీబస్సులు ఉంటాయి.నాగర్‌కర్నూల్ చేరుకొని కూడా అక్కడినుంచి కొల్లాపూర్ చేరుకోవచ్చు.వనపర్తి నుంచి నేరుగా కొల్లాపూర్ చేరుకోవచ్చు.

## యువత నిరాశపడొద్దు ..

**ఉద్యోగ నోటిఫికేషన్ మళ్ళీ వేస్తాం**

**రభి పంటకు రైతు భరోసా ఇస్తాం**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం**

**ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

**కొత్తకోటకు 50 పడకల**

**హాస్పిటల్ కట్టి తిరుతాం**


**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**ముగిసిన సీడీసీ చైర్మన్ ప్రమాణస్వీకారం**



కార్యక్రమంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

**కొత్తకోట అక్టోబరు 27 ప్రభాతవార్త :** యువత నిరాశపడొద్దు మళ్ళీ ఉద్యోగ నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం కొత్తకోటలోని బిపిఆర్ గార్డెన్స్ లో సీడీసీ చైర్మన్ గా నియామకం అయిన పాపయ్యగారి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది రైతు భరోసా ఇవ్వడం లేదని వచ్చే రభి సీజన్లో రైతు భరోసా అందజేస్తామని తెలిపారు.రైతుల పక్షాన పని చేస్తుందని అన్నారు. 2లక్షల రుణమాఫీ చెప్పింది చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇప్పటికి దాదాపు రుణమాఫీ పూర్తి చేసే చేరువలో ఉందని ఇంకో 10 వేల కోట్లు ఇస్తే రైతు రుణమాఫీ పూర్తిగా అవుతుందని అందుకు డిసెంబర్ 9 లోపు పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. యువకుల కోసం మన ఉమ్మడి జిల్లాలకు 2 ఇంజనీరింగ్ కాలేజీలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే లా కాలేజీ కూడా మంజూరు చేసేందు చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. నాటెల్లి, కొన్నూర్, రామన్ పాడ్ లిఫ్ట్‌ల ద్వారా చెరువులకు సాగునీటితో నింపిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్ట్ లను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. దీపావళి నుండి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని బిసిలకు 5 లక్షలు,ఎస్సి,ఎస్టి, లకు 6లక్షలు విడతల వారీగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుందని చెప్పారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి 50 పడకల హాస్పిటల్ కోసం నిధులు మంజూరు అయ్యాయని అనువైన స్థలం కోసం పరిశీలనలో ఉన్నామని స్థలం దొరికిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేసిందని ఫైలెట్ ప్రాజెక్టు కోసం కేవలం మంత్రుల నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కావాలని అడిగినప్పుడు వెంటనే మంజూరు చేసి శంకుస్థాపన చేశామని తెలిపారు. కొత్తకోటలో బాలికల ప్రభుత్వ సరైన -మిగతా2లో..



కార్యక్రమంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

## అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా..!

**రైతులను మభ్య పెట్టడం కోసం రైతు నిరసన**

**అబద్ధాలు చెప్పడం తప్ప**

**అభివృద్ధి ఎక్కడ జరగలేదు**

**పెబ్బేరు సంతా స్థలంపై వనపర్తి బస్టాండ్ పక్కన**

**ఉన్న స్థలంపై చర్చకు నేను సిద్ధం,**

**నువ్వు సిద్ధమా అని ఎమ్మెల్యే సవాల్**

**రైతు ధర్నా ఒక మాయ**

**ప్రజలను మభ్యపెట్టడం తప్ప**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై**

**ధ్వజమెత్తిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** రైతుల మీద కపట ప్రేమ చూపిస్తున్న బిఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫైర్ అయ్యారు. వనపర్తి నంది హిల్స్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం మీరు సిద్ధమని సవాల్ విసిరారు. రైతుల మీద కపట ప్రేమ చూపిస్తూ బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టిన ఇంకా సిగ్గులేని నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారు అని అ న్నారు. 2014 నుంచి పది సంవత్సరాలు అధి కారంలో ఉండి ఏం సాధించారు, అప్పుల తెలం గాణ మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి న అభివృద్ధి ,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పుడు 69 వేల కోట్ల ఉన్న అప్పులలో ఉన్న తెలంగాణను 7 లక్షల 12 వేల కోట్ల రూపాయ లకు అప్పుల తెలంగాణగా ఇచ్చి వెళ్లారు. ఇదేనా మీ అభివృద్ధి అని ఎదవ చేశారు.

**రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 60 రోజులలో 22 లక్షల 35 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ చేశాం, కొన్ని సాంకేతిక సమస్యల వల్ల 20 లక్షల రైతులకు రుణమాఫీ పెండింగ్ లో ఉన్నది అనే మాట వాస్తవం దాన్ని కూడా, దానిని కూడా త్వరలో అమలు అయ్యే విధంగా చేస్తాం. రైతు భరోసా ఒక సీజన్‌కు 7500 రెండు సీజన్లో కలిపి 15 వేల రూపాయలు ఇవ్వడం కోసం క్యాబినెట్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 5ఎకరాల భూమి ఉన్న వాళ్ళకి 10 ఎకరాల భూమి ఉన్న వాళ్ళకి ఇవ్వాలా ప్రజల సూచన తీసుకుంటున్నాం దానిని కూడా అమలయ్యే విధంగా అన్ని విధాలుగా చర్యలు చేపట్టాం,గత ప్రభుత్వంలో కొండలకు గుట్టలకు ఇచ్చి అవకతవకలకు పాల్పడింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలా జరగకుండా నిజమైన వ్యవసాయ దారులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుంది.

**గుడి భూములు స్థలాలపై చర్చకు సిద్ధమా..**

పెబ్బేర్‌లో ఉన్న సంత స్థలంపై,వనపర్తి బస్టాండు పక్కన ఉన్న స్థలంపై ఆలయంలో ఉన్న పూజారుల కాళ్లు పట్టుకొని అయినా వారిని ఒప్పిస్తాం, పెబ్బేరు స్థలంపై మీ ప్రమేయం లేదు అని తడి గుడ్డలతో గుడిలో ప్రమాణం చేస్తావా, నేను కూడా తడి గుడ్డలతో ఆలయంలోకి వస్తాను . నాకు ఎలాంటి సంబంధం లేదు అని నిరూపిస్తే మీపై ఆరోపణలను చెయ్యకుండా ఉంటాం నువ్వు రెడీనా అని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫైర్ అయ్యారు.

**రైతు ధర్నా చేసే నైతిక హక్కు లేదు..**

రైతు ధర్నాకు వస్తున్న హరీష్ రావుని అడుగుతున్న వనపర్తి లో ఏం అభివృద్ధి పనులు చేసి సాధించారు అని వస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రజలను మభ్య పెట్టడం తప్ప పది సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం వనపర్తిలో రైతు ధర్నా చేసి నైతిక హక్కు మీకు లేదని ఎదవ చేశారు. ఈ సమావేశంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్లు, బ్రహ్మాచారి,చీర్ల సత్యం సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహకరిస్తా..

**పాలమూరు విశ్వవిద్యాలయంలో**

**ఇంజనీరింగ్ కాలేజ్, లా కళాశాలలకు క్యాబినెట్ ఆమోదం**

**ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు**

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేను**

**ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి**

**మహబూబ్‌నగర్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో పాలమూరు విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇంజనీరింగ్, లా కళాశాలకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అనుమతి లభించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని వారి నివాసంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమంలోని నవరత్నాలు గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే 200ల మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి అభినందించారు.మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పియు యూనివర్సిటీ క్రాస్ కంట్రీ..

**స్త్రీ,పురుషుల క్రికెట్ స్త్రీల విభాగంలో ఎంపికలు**



క్రికెట్ పోటీలకు ఎంపికైన జట్టు

**మహబూబ్‌నగర్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** పాలమూరు యూనివరిటీ క్రాస్ కంట్రీ స్త్రీ, పురుషులు, క్రికెట్ స్త్రీల విభాగంలో క్రీడాకారులను సౌత్‌జోన్/ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికలు చేసినట్లు యూనివర్సిటి పిడి డా.వై. శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు మంగుళూరు యూనివర్సిటీ పిడి డా.వై.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు మంగళూరు యూనివర్సిటీ,మైసూరు యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో క్రాస్ కంట్రీ పురుషుల విభాగంలో కె.శి, ధర్మనాయక్, అశోక్, అరవింద్, హరికృష్ణ, ఉషనప్ప, క్రాస్ కంట్రీ స్త్రీల విభాగంలో జి. మహేశ్వరి, రాజేశ్వరి, ఎల్.నందిని,ఎం. జయలక్ష్మి, పి. గాయత్రి,పి. హైమావతి, క్రికకెట్ స్త్రీల విభాగంలో ఎస్. నిఖిత, ఎం. అనిత, జ్యోతిర్మయి, మంజుల, జి. నవ్య, రజిత, వై.త్రివేణి, పి. శ్వేత, కె.హిందు, జి.లావణ్య, ఎం. మహేశ్వరి, కె.కళ్యాణి,ఒమేగా,రుచిత, పి.కృష్ణవేణి,లోకేశ్వరి,లక్షిత, ఆర్.శిరీష,కె.మీనాక్షి, పద్మ, ఆర్.సంజన రాథోడ్, పాలమూరు క్రీడాకారులు పాల్గొంటారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని పియు ఉపకులపతి ప్రొ॥జి.ఎన్. శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ మేడం, డా.వై. శ్రీనివాస్, కోచ్ మున్నన్, ఆర్.శ్రీనివాస్, డా. సత్యభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. దీని తర్వాత క్రికెట్ స్త్రీల విభాగంలో క్యాంప్ వనపర్తి అకాడమిలో ఉంటుందని తెలిపారు. తద్వారా మైసూర్ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ పోటీలలో పాల్గొంటుంది.

# యువత నిరాశపడొద్దు ..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే 25లక్షలు అదనపు గదుల కోసం నిధులు మంజూరు చేశారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకునేది ఎక్కువ చేసేది తక్కువ అని విమర్శించారు. చెరుకు రైతుల పక్షాన ప్రభుత్వం తో కలిసి న్యాయమైన డిమాండ్లను సాధించే దిశగా సీడీసీ చైర్మన్ భాద్యత ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కెన్ యాజమాన్యం చైర్మన్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యేలు,ప్రణాళిక సంఘం ఉపధ్యక్షులు చిన్నారెడ్డి లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాచల యుగేందర్ గౌడ్, అరవింద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయేజ్, మిషేక్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బిచుపల్లి,పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి,మిషేక్,సుభాష్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బాబు, డబ్బ సలీం, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములవుదాం

**10వ వార్డులో పర్యటించిన చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**మహబూబ్‌నగర్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణాన్నిఅ భివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోయే పనిలో అందరం కలిసి అడుగేవేద్దామన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని పదోవార్డు వెంకటరమణ కాలనీలో అడుగు అడుగున సమస్యలే ఉన్నాయని, అతి త్వరలో కాలనీలో నూతన డ్రైనేజీని ప్రారంభిస్తామన్నారు. కాలనీ వాసులతో కలిసి ప్రకటించి పలు సమస్యలను గుర్తించారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వార్డు విజిట్‌లో కౌన్సిలర్ రాజురాణి పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

# మండలంలో మాజీ ఎమ్మెల్యే ఆల పర్యటన

**దేవరకద్ర,అక్టోబరు 27 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం డోకూరులో జరిగిన సింగిల్‌విండో డైరెక్టర్ ప్రతాపరెడ్డి మనుమరాలి డోలారోహణ శుభ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అలాగే అదే గ్రామంలో మృతి చెందిన హరిజన్ రాములు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. బస్వాపూర్‌లో బిఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్‌గౌడ్ కూతురి, కుమారుడి పుట్టుచీర, పట్టుపంచె శుభ కార్యక్రమానికి కూడా మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాంత్, దేవరకద్ర పిఎసిఎస్ చైర్మన్ నరెందర్‌రెడ్డి, నాయకులు కొండారెడ్డి, తిరుపతయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

# స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి

**ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**పెబ్బేరు అక్టోబరు 27 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాప్‌ను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతపల్లి చంద్రశేఖర్ ప్రారంభించడం జరిగింది. వారి ఆహ్వానం మేరకు షాప్‌ను సందర్శించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వారిని అభినందించడం జరిగింది. ప్రజాసేవ కోసం రాజకీయ రంగంలో ముందుకు నడుస్తూ ఆటోమొబైల్ షాపును విజయవంతంగా ముందుకు నడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్‌సాగర్, సోషల్ మీడియా రమేశ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా షాప్ నిర్వహిస్తున్న
చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న డిసిసి జిల్లా అధ్యక్షులు

# ఎంబిసి చైర్మన్‌ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

**పెబ్బేరు అక్టోబరు 27 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణానికి చెందిన వడ్డేర సంఘం నాయకులు హైదరాబాద్‌లోని ఎంబిసి చైర్మన్ వడ్డె జైపాల్‌ని వారి సంఘం నాయకులు కలిశారు. చైర్మన్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో శాసనసభ సీట్లు పెరిగే అవకాశం ఉందని మీరు కూడా పార్టీలకు అతీతంగా ఒకే తాటిపైకి వచ్చి అందరు ఏకం ఐ కులానికి శాసనసభ సీట్లు సాధించుకోవాలని కోరారు. సంచార జాతులు కూడా ఎదగాలని వారు అన్నారు. సంచార జాతులు అభివృద్ధి కొరకు ప్రభుత్వం 400 కోట్లు విడుదల చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి వడ్డె ఈశ్వర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండల వెంకటస్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షులు భూమయ్య, కార్యనిర్వహక అధ్యక్షులు వడ్డె రమేశ్, ప్రధాన కార్యదర్శి కిష్టగిరి వెంకటయ్య, ముఖ్య నాయకులు శ్రీశైలం, బలరాం, రమణ, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.



ఎంబిసీ చైర్మన్ ను సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

# రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**పెబ్బేరు అక్టోబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో అదివారం రోజు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పిల్లల్లో తిరుగుతూ ప్రజా రైతు సదస్సును విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. రైతుల సమస్య పై నిరసన తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాదకులు రైతు పక్షపాతి అయినా కేసీఆర్ ప్రభుత్వం హయంలో వ్యవసాయ పండుగల ఉండేదని రైతు రాజులగా కొనసాగేవారు అని గుర్తు చేశారు. కానీ రైతు సంక్షేమాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. కార్యక్రమంలో పెబ్బేర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లా రెడ్డి,సాయినాథ్, శేఖర్ గౌడ్, సంతోష కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశాల్లో మాట్లాడుతున్నా టీఆర్ఎస్ నాయకులు

# ఘనంగా ఆర్ఎస్ఎస్
# 100వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దండ, అక్టోబరు 27 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి గ్రామంలో పుర వీధుల గుండా పాదచలనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వక్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ ఐక్యత కోసం పాటు పడాలని, హిందు మతంపై దాడులను అరికట్టేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో విజయేందర్‌రెడ్డి, వేణుగోపాలాచారి, శ్రీధర్, కృష్ణారెడ్డి, చిందం కృష్ణయ్య, శేఖర్‌రెడ్డి, పాండురంగాచారి, జూలూరి బాలస్వామి, వెంకటరమణారెడ్డి, తంబాలు, శ్రీనివాస్, శోభన్‌బాబుతో పాటు తదితరులు ఉన్నారు.



పాదచలనం చేస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు..

**ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైన్స్ యాజమాన్యం**

**బేరం కుదిరితే ఒకే.. లేదంటే కేసులు..**

**మిడ్జిల్‌లో శాంతిభద్రతలకు విఘాతం**

**మిడ్జిల్,అక్టోబరు27 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో మద్యం ఏరులై పారుతుంది. వైన్స్ యజమానులు నిబంధనలకు పాతిరేస్తూ మద్యం విక్రయాలు చేపడుతున్నారు. మద్యం లైసెన్స్ నిర్వాహకులకు ఆదాయంపై ఉన్న ధ్యాస ప్రజల ప్రాణాలపై లేకుండా పోయింది. మండల కేంద్రంలో రెండు మద్యం దుకాణాలకు లైసెన్స్ ఉన్నాయి. రెండు దుకాణాలు వేరువేరు చోట నిర్వహించాలి. మద్యం లైసెన్స్ దారులు కుమ్మక్కై సిండికేట్‌గా మారి రెండు రెండు దుకాణాలను ఒకే దగ్గర నిర్వహిస్తున్నారు. ఒక కౌంటర్ రిటైల్ ఒక కౌంటర్ హోల్‌సేల్‌గా అమ్మకాలు జరుపుతున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వైన్స్ దుకాణాలు నడుపుతున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో గల్లీకో వైన్‌షాపు నిర్వహించిన ఏనాడు ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. శివారు ప్రాంతాలు మొదలుకొని మారుమూల పల్లెల వరకు దాదాపు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మద్యం ఏరులై పారుతుంది. ఆ మద్యం విక్రయించే వ్యక్తి ఒకప్పటిలా చిన్న దుకాణం పెట్టుకొని ఉండడు. గ్రామాలలో చిన్నపాటి వైన్స్‌ల మాదిరిగా దుకాణాలను కొనసాగిస్తున్నారు.

**విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**

**బేరం కుదిరితే ఒకే ....లేకపోతే కేసులు**

ప్రస్తుతం నడుస్తున్నది ప్రభుత్వ మద్యం దుకాణాలు కావడంతో అటు ఎక్సైజ్ సిబ్బందికి, ఇటు పోలీస్ స్టేషన్లలో పనిచేసే సిబ్బందికి బాగానే పరిచయాలుంటున్నాయి. దీంతో ఎక్కువ మద్యం తీసుకెళ్లే వారి జాబితా, బెల్టు షాపులు నిర్వహించి ఎక్కువ ధరకు మద్యం అమ్మేవారిపై దృష్టి సారిస్తారు. వారిపైనే ఎక్కువ నిఘా ఉంచుతారు. అలాంటి వారి నుంచి కొందరు పోలీసులు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. బేరం కుదిరితే పైసలు పుచ్చుకుంటున్నారని, బేరం కుదరకపోతేనే కేసుల వరకు వెళ్తున్నారని సమాచారం. మద్యం విక్రయాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నా మద్యం కేసులు నమోదు కాకపోవడం వెనుక బేరసారాలే ప్రధాన కారణమనే ఆరోపణలున్నాయి. ఇక పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో నెల మామూళ్లు మాట్లాడేసుకుంటున్నారని సమాచారం.



మిడ్జిల్‌లోని వైన్‌షాపు

**శాంతి భద్రతలపై ప్రభావం....**

మద్యం వినియోగం పెరుగుతుండడంతో సమాజంలోని చాలా అంశాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. పేదల ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, శాంతిభద్రతల విషయంలో ఎక్కువగా సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం అనుమతు ఇచ్చిన షాపులకు తోడుగా బెల్టు షాపులు ఉండడంతో ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు మద్యం అందుబాటులో ఉంటున్నది. అర్థరాత్రి కూడా యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. మద్యం వినియోగం పెరగడం వల్ల ఘర్షణలు, కుటుంబ పంచాయతీలు పెరుగుతున్నాయి. మహిళలు, పిల్లలపై అఘాయిత్యాలకు ప్రధానంగా మద్యమే కారణమవుతున్నది.

# తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

**-అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**

**దేవరకద్ర,అక్టోబరు 27 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడకూడ స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.పురోహితుల వేధ మంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపో యారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామివారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిదపూజలను నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

# త్వరలో సిపిఎస్ రద్దు తథ్యం: పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

**మహబూబ్‌నగర్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) త్వరలో రద్దు కావడం తథ్యమని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా వి. బుచ్చారెడ్డి ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి. మదన్‌మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లోని పిఆర్‌టియు భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర నేతలతో నిర్వహించిన సమావేశంలో శ్రీపాల్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి విఘాతంగా ఉన్న సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామని అన్నారు. ఈ విషయంగా సానుకూలంగా ఉన్న ప్రభుత్వం త్వరలో సిపిఎస్‌ను రద్దు చేస్తూ, ఓపిఎస్‌ను అమలు చేసేందుకు సంసిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల పెండింగ్ బకాయిలను త్వరితగతిన మంజూరయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పిఆర్‌టియు టిఎస్‌ను మరింతగా బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా గౌనవ అధ్యక్షులుగా ఎన్నికైన బుచ్చారెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. కాగా జిల్లా అధ్యక్షులు మదనమోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్‌రెడ్డిలు సంఘ పటిష్టతకు చేస్తున్న కృషిని శ్రీపాల్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఆత్మగౌరవ సభకు తరలివెళ్లిన మాల మహానాడు నాయకులు

**అయిజ అక్టోబరు 27 ప్రభాతవార్త :** తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే మాలల ఆత్మ గౌరవ సభా కార్యక్రమానికి ఆదివారం పట్టణం నుండి మాల మహానాడు నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా దళితులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని జనాభా దామాషా లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని కోరారు. అంతేకాకుండా భవిష్యత్ లో రాజ్యాధికారం కోరకు ఎస్సి, ఎస్టీ, బిసీ లంతా ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాల మల్లికార్జున తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షుడు మాట శివరాజ్ సిందనూర్ నరసింహులు, ట్రాక్టర్ మాల నాగరాజు, గునల్ నర్సింహులు, సురేష్ కుమార్, రంగన్న, మల్లేష్, నాగరాజు, ఆటో పరమేష్, డిఆర్ శ్రీకాంత్, మున్సిపల్ కృష్ణ, నెహ్రూ, కర్ణ, దేవేంద్ర, నగలదిన్నె వీరేశ్, బాలు, ఎం ఆటో వీరేశ్, మునిస్వామి, మహేంద్ర, చంటి, రాజు, పరుష, గణేష్ కిషోర్, బొరవెల్లి రవి, శివ, రామకృష్ణ, జల్లపురం రవి, తిరుమల్, లింగపురం లింగడు, బబోయలగుడ్డం తిమ్మప్ప, టిటి దొడ్డి బజారి, ఆలూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన సుగుణ ఇరవై ఒక్క వర్ధంతి సభ

**గద్వాల అక్టోబరు 27 ప్రభాతవార్త :** సుగుణ 21 వర్ధంతి సభ ఆదివారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఉదయం సెషన్కు సుగుణ క్లాస్ మేట్ అయినా నాగేశ్వరచారి సుగునక్కా జ్ఞాపకాల గురించి మాట్లాడడం జరిగింది.సుగునక్క రాడికల్ విద్యార్థి సంఘంలో ఉన్నప్పుడు రాడికల్ విద్యార్థి సంఘం లో చాలా చురుకుగా పాల్గొనేదన్నారు. విలేజ్ క్యాంపులు చేసేదని, వరకట్నం గురించి చర్చలు పెట్టేదని తెలిపారు. రైతు ఉద్యమకారుడు, రైతు స్వరాజ్య వేదిక,బి కొండల్ రెడ్డి దామ గుండం ప్రాజెక్టును వ్యతిరేకించారు. ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, చెట్లను కొట్టుయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు, సాయిబాబా జ్ఞాపకాలు, ఆయన జీవితం, ఆయన అంగవైకల్యం మొదలైన అన్ని విషయాలను ఆయన తమ్ముడు రాందేవ్ వివరించాడు. ఆయన ఇంకా వైకల్యంతో పాటు ప్రభుత్వంతో కూడా పోరాటం చేశాడని,ఎన్నో ఉద్యమాలకు మద్దతు తెలిపాడని, ఆయన జీవితాన్ని చిత్రీకరించాడు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ప్రజా సంఘాల మిత్రులందరూ తమ సందేశాలు ఇచ్చారు. న్యాయవాది మధుసూదన్ బాబు, సాయిబాబాతో తనకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. తను విద్యార్థిగా ఉన్నప్పుడు అరెస్టు అయితే, సాయిబాబా ఒక్కడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తనను విడుదల చేయాలని డిమాండ్ చేశాడని గుర్తు చేసుకున్నారు. నడిగడ్డ ఉద్యమంలో మరణించిన అమరులను సంవత్సరానికి ఒకసారి గుర్తు చేసుకోవాలి అన్నారు. సుగుణ వర్ధంతి సభను కుటుంబ సభ్యులు కాకుండా ప్రజలు మిత్రులు చేయాలని కొన్ని ప్రజా సంఘాలు ప్రతిపాదన పెట్టాయి. ఇంకా ఈ సభలో ప్రభాకర్ టీపీఎఫ్, సుభాష్ విజయభాస్కర్,కేఎన్పి రవికుమార్, గోపాల్ యాదవ్ ఇక్బాల్ పాషా, సిఎంఎస్ శ్రీదేవి, నాగర్‌దొడ్డి వెంకట్ రాములు, మక్బూల్, నాగన్న, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం కురువ పల్లయ్య, రాయచూరు నుంచి వచ్చిన శ్రీనివాస్, బార్ కౌన్సిలర్ మెంబర్ కొండారెడి, చైతన్య మహిళా సంఘం జ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.



సుగుణ వర్ధంతి సభలో పాల్గొన్న ప్రజా సంఘాల ప్రతినిధులు

# ఘనంగా జడ్పీ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు...

**ఆత్మకూరు అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దేవరకద్ర మాజీఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని శిరిడిసాయి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు మండలంలోని యువత గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,పెద్ద ఎత్తున తరలివచ్చి సీతా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకు ముందుగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ఆశీర్వచనాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆత్మకూరు మండంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి ,తిరుపతయ్య గౌడ్ ,ఎస్.టి.డి శ్రీనివాసులు ,కోట్ల వెంకటేష్, గాలి పంపు శ్రీనివాసులు, తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# మండలాన్ని మూడాలో
# విలీనం చేస్తే ఉద్యమిద్దాం

**మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ**

**కోయిలకొండ,అక్టోబరు 27 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండలాన్ని మూడాలో విలీ నం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మం డల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రభు త్వం తెచ్చిన జిఓను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోయిల్‌కొండ మండలం మూడా పరిధిలోకి వెళితే మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు చాలా నష్టపోవడం జరుగుతుందన్నారు. విలీనం అనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీల నేతలు పాల్గొన్నారు.



# నేడు వ్యవసాయ రంగంపై
# లీగల్ చట్టాలపై అవగాహన

**దేవరకద్ర,అక్టోబరు 27 ప్రభాతవార్త :** దేవరకద్ర రైతు వేదికవద్ద సోమవారం వ్యవసాయ రంగానికి సంబంధించిన లీగల్ చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసా య అధికారి రాజేందర్ అగర్వాల్ తెలిపారు. ఉదయం 10 గం. లకు జరిగే కార్యక్రమానికి జిల్లా జడ్జితో పాటు సంబంధిత న్యా యవాదులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఆయన తెలిపా రు. కావున కార్యక్రమానికి మండలంలోని రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

# రాములనాయక్‌ను
# సన్మానించిన తీన్మార్ మల్లన్న



రాములనాయక్‌ను సన్మానిస్తున్న తీన్మార్ మల్లన్నఆల

**కోయిల్‌కొండ,అక్టోబరు 27 ప్రభాతవార్త :** లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం.రాములనాయక్‌ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం హైదరాబాద్‌లో పూలమాల, వాలువాతో ఘనంగా సన్మానించారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి రాములనాయక్ ఎంతో శ్రమించాడని, రాములనాయక్ రాత్రింబవళ్లు ఎంతో కష్టపడడంతో రాములనాయక్ శ్రమను గుర్తించిన తీన్మార్ మల్లన్న రాములనాయక్‌ను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత రాములనాయక్ మాట్లాడుతూ నా శ్రమను గుర్తించి నన్ను సన్మానించిన తీన్మార్ మల్లన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి ..

**డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్**



అమరచింత డిసిసి జిల్లా కార్యదర్శి,
అయూబ్ ఖాన్ స్వగృహంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**అమరచింత అక్టోబరు 27 ప్రభాతవార్త :**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వనపర్తి జిల్లా డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అమరచింత పట్టాణానికి చెందిన బాధిత కుటుంబానికి చెందిన జిల్లాకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ స్వగృహములో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో వైద్యం కోసం 15 లక్షల ఆరోగ్య భీమా అమలు చేసిందని పేదలకు వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి విష్ణు ,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్ ,ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి ప్రభుదాస్, జిల్లా నాయకులు చిరంజీవి ,సరవన్న ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అషు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కోర్సుల్లో దరఖాస్తు చేసుకోవాలి..

### కొత్త కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు చివరి తేదీ అక్టోబర్ 30

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ బిటెక్, పిజి చదువుకున్న నిరుద్యోగ విద్యార్థినిలు, మహిళలకు వివిధ వృత్తులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌లో ఆరు నూతన కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ సంవత్సరానికి మహబూబ్‌నగర్ బాలికల (ఐటిఐ), అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రానికి అనుమతి వచ్చిందని, ఈ సంవత్సరం నుండే ఈ కళాశాలల్లో కోర్సులు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు. ఈ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ సంవత్సరం నవంబర్ 25నుండి ఆరునూతన కోర్సులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఒక సంవత్సరం వ్యవధి కలిగిన మాన్యూ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటో మేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్ టూల్స్, రెండు సంవత్సరాల వ్యవధి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్ సిఎస్‌సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో అక్టోబర్ 30 వరకు వాక్ ఇన్ అడ్మిషన్స్ దరఖాస్తుల స్వీకరణ (ఇంటర్నెట్)లో చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 30వ తేదీ ఉదయం 11గం.లలోగా ఒరిజినల్ సర్టిఫికెట్‌లను, ఎస్ఎస్‌సి, కుల ధృవీకరణ, (కొత్తది), బోనఫైడ్స్, స్థానిక (లోకల్), సర్టిఫికెట్స్, టిసి సర్టిఫికెట్‌లను మీ ఫొటోతో సహా ఆన్‌లైన్‌లో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఇందుకుగాను హెచ్‌టిటిపి//ఐటిఐ.తెలంగాణ.జిఓవి. ఇన్ వెబ్‌సైట్ నందు మీ మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని ఆమె తెలిపారు. దరఖాస్తు ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో నేరుగా ఈనెల 30వ తేదీలోపు ఏ రోజైనా మహబూబ్‌నగర్ బాలికల ఐటిఐ కేంద్రంలో వాక్‌ఇన్ అడ్మిషన్‌కు హాజరు కావచ్చని తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**లింగాల,అక్టోబరు 27 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను కార్యకర్తలతో చర్చించి అధికారులతో చరవాణిలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీ లేని గ్రామాలకు నూతనంగా గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలకు బిటి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, అంగన్‌వాడి సొంత భవనాలు, ప్రహరీగోడ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ రాజు, పూజారి వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, నారాయణగౌడ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## నవోదయ విద్యాలయంలో దరఖాస్తుల ఆహ్వానం

**బిజినేపల్లి,అక్టోబరు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025,26 విద్యా సంవత్సరం 9వ తరగతి, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. భాస్కర్‌కుమార్ కోరారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ కోరారు. ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, 2025,26 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి 1.5.2010,31.07.2012 తేదీల మధ్య జన్మించి ఉండవలెనని తెలిపారు. 11వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలు ఉచితంగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్ కోరారు.అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 08.02.2025న నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అర్హులైన ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలని వారు కోరారు.

## వీఓఎపై దాడి...పోలీసులకు ఫిర్యాదు

**వెల్దండ, అక్టోబరు 27 ప్రభాతవార్త:**మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఇందిరక్రాంతి పథకం ఐకేపీలో గ్రామ సంఘం అసిస్టెంట్ వీఓఎగా విధులు నిర్వర్తిస్తున్న కొంగళ్ల హైమావతిపై ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఐకేపీ వీఓఎ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు సుమలత ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాచూర్ గ్రామంలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో దుర్గా మహిళా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ లోన్లు, ఇతర అంశాలపై సంఘం సభ్యులు చర్చిస్తున్న తరుణంలో అదే సంఘం సభ్యురాలు గంగాధారి వెంకటమ్మ, భర్త కృష్ణయ్యలు సమావేశానికి వచ్చి అసభ్యకరంగా మాట్లాడి వీఓఎ హైమావతిపై కట్టెతో కొట్టి విచక్షణ రహితంగా దాడి చేశారు. అక్కడున్న సంఘం సభ్యులు వీఓఎను ఎందుకు కొడుతున్నావని ప్రశ్నించగా, వారిని కూడా కొట్టారని ఆమె పేర్కొన్నారు. దాడికి పాల్పడిన భార్యభర్తలు వెంకటమ్మ, కృష్ణయ్యలపై చట్టరీత్య చర్యలు తీసుకొని వీఓఎలకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎపీఎం రాములు, రాష్ట్ర నాయకులు యాదగిరి, చంద్రశేఖర్, రామస్వామి, జంగయ్య, జంగమ్మ, వసంత, మణిపాల్, జహేదా, సీసీలు, వీఓఎలు, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## మాజీ ఎమ్మెల్యే,సీతా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరచింత అక్టోబరు 27 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే ,సీతా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, మఖ్తల్, దేవరకద్ర నియోజకవర్గాలను అభివృద్ధి చేశామని ప్రజల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రజలు నాపై చూపుతున్న అభిమానం చాలా సంతోషమని కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మఖ్తల్ నియోజకవర్గం నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎంపిటిసి తిరుమలేష్ ,ఎస్టిడి శ్రీను,బాలకృష్ణారెడ్డి ,కొత్తూరు వెంకటేష్,బుచ్చిరెడ్డి,కమ్మరిసూరి,బాలరాజ్,యోబు దేవరాజ్ ,సుధాకర్ రెడ్డి ,వెంకటేష్ వీరితో పాటు సీతా దయాకర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డికి ఘన సన్మానం

**కల్వకుర్తి, అక్టోబరు 27 ప్రభాతవార్త:**రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా ఇటీవల నియమితులైన కేవీఎన్‌రెడ్డిని ఆదివారం కల్వకుర్తి లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని రమేష్ కేవీఎన్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంఘం

## 327 యూనియన్‌లో చేరికలు...

**కల్వకుర్తి,అక్టోబరు 27 ప్రభాతవార్త:**కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్‌నాయకులు ఆదివారం ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో స్థానికఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఐఎన్టీయూసీ 327 యూనియన్‌లో చేరారు. గతంలో 1104 యూని యన్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రాజు,సభ్యులుశ్రీనివాస్ తదితరులకు ఎమ్మెల్యే ఐఎన్టీయూసీ కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మె ల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు.మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, యూనియన్ జిల్లానాయకులు లక్ష్మయ్య,శ్రీనివాసులు,శ్రీధర్‌చారి,కొమ్ముకృష్ణ,ప్రసాద్,రాఘవేందర్, కాంగ్రెస్‌నా యకులు బొమ్మ ఆంజనేయులు,జిల్లెల్ల రాములు, సంతుయాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## రాజేశ్వరి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్

**గద్వాల, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మైనర్ బాలిక రాజేశ్వరి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ డిమాండు చేశారు. ఆదివారం పౌరహక్కుల సంఘం నాయకులు బిజ్వారం గ్రామాన్ని సందర్శించారు. బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డే రాజేశ్వరి తండ్రి వడ్డే గోపాల్ 12 సంవత్సరాల క్రితం చనిపోయాడని తెలిపారు. రాజేశ్వరి తల్లి, చెల్లి తమ్ముడు కలిసి ఉంటున్నారన్నారు. రాజేశ్వరి ఐదవ తరగతి వరకు చదువుకుందన్నారు. ఆ తర్వాత సత్యారెడ్డి ఇంట్లో ఐదు సంవత్సరాలు పనిచేసిందని తెలిపారు. సత్యారెడ్డి కుమారుడు హైదారాబాద్ నుండి అమెరికాకు వెళ్లడం వల్ల సత్యారెడ్డి సడ్డకుడైన బండ్ల రాజేశేఖర్ రెడ్డి ఇంటికి రాజేశ్వరిని పని చేయడానికి పంపడం జరిగిందని తెలిపారు. అక్కడ ఆమె కేవలం ఐదు నెలలు మాత్రమే పనిచేసిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఇంటిలో ఆగస్టు నెలలో బంగారు పోయిందని, ఆ అమ్మాయిని నీవే దొంగతనం చేశామని, బంగారు ఇవ్వాలని ఒత్తిడి చేశారన్నారు. రాజేశ్వరి అమ్మమ్మను పిలిచి మీ అమ్మాయిని, తీసుకువెళ్లమని వెంట పంపారని తెలిపారు. ఆ తర్వాత రెండు నెలలకు అక్టోబరు నెల ప్రారంభంలో మళ్లీ మల్దకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇంటికి వచ్చి మీ అమ్మాయి రాజశేఖర్ రెడ్డి ఇంటిలో దొంగతనం చేసింది. కావున ఈ అమ్మాయిని విచారించి మా బంగారం తిరిగి రెడ్డికి ఇవ్వాలని పోలీసులు వార్నింగ్ ఇచ్చి వెళ్లారని తెలిపారు. మళ్లీ 11న మల్దకల్ పోలీసులు ఇద్దరు మగ కానిస్టేబుళ్లు వచ్చి రాజేశ్వరి ని, వాళ్ల పెద్దమ్మను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. మల్దకల్ ఎస్సై రాజేశ్వరిని ఒంటరిగా ఒక గదిలోకి తీసుకువెళ్లి ఎలాంటి హెచ్చరికలు చేశాడో, లేక చిత్రహింసలు చేశాడో ఆ అమ్మాయి చెప్పలేకపోయిందన్నారు. మీ అమ్మాయి నీకు బంగారు ఇచ్చిందని మాతో చెప్పిందని అని చెప్పి పెద్దమ్మను ఎస్సై గదిలోకి తీసుకో వెళ్లి అడిగాడు అని తెలిపారు. లేదు సార్ అని చెప్పింది. అన్నారు. ఆమె బయటికి వచ్చి పెద్దమ్మకు రాజేశ్వరి బంగారం నాకిచ్చినావని చెప్పినావని ఎస్ఐ అంటున్నాడు అని పెద్దమ్మ చెప్పటం జరిగిందన్నారు. చెప్పినావా అని పెద్దమ్మ రాజేశ్వరిని అడగగా లేదమ్మా నేను చెప్పలేను అని చెప్పింది అని తెలిపారు. ఇలా ఎస్సై తప్పుడు మాటలతో వారిని మానసికంగా హింసించడం వల్ల వారిని రెండు రోజులు వరుసగా పిలిపించడం జరిగిందన్నారు. దసరా పండుగ దగ్గరకు వస్తుంది. రెడ్డి నా బిడ్డను ఇంటికి పంపమని పోలీసులకు చెప్పమని కోరగా రాజేశ్వర్‌రెడ్డి సూచన మేరకు ఎస్సై వారిని ఇంటికి పంపడం జరిగిందన్నారు. ఇంటికి వచ్చిన మరుసటి రోజు పండుగ రోజున స్నానం చేయడానికి వెళ్లి వాళ్లమామ ఇంట్లో ఉన్న పెస్టు సైడ్ మందును తాగి కింద పడిపోయిందన్నారు. ఆమె స్పృహలో లేకపోవడంతో వెంటనే గద్వాల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అన్నారు. ఇక్కడ డాక్టర్లు ఈమెకు సీరియస్‌గా ఉందని, కర్నూలుకు రెఫర్ చేశారన్నారు. అయితే అంబులెన్స్ డ్రైవర్ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బాగా చూస్తారని అక్కడికి తీసుకెళ్లి చేర్పించారన్నారు. మల్దకల్ పోలీసులు ఆసుపత్రికి వెళ్లి మీకు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయడానికి డబ్బులు ఎక్కడి నుండి వచ్చినాయని విచారించరని తెలిపారు. అయితే అమ్మాయి తల్లి మా భర్త చనిపోయిన తర్వాత ఎల్ఐసి వారు ఇచ్చిన 75 వేల రూపాయలు, మా తమ్ముడు లక్ష రూపాయలు, మా అక్క ఒక 50,000 ఇచ్చిందని తెలిపారు. ఆ డబ్బుతో చికిత్స చేయించామని, అక్కడ ఆసుపత్రి వాళ్ళు ఈ అమ్మాయి చాలా కష్టంగా వెళ్ళమని సూచించడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజులు జీవన పోరాటం చేస్తూ రాజేశ్వరి చనిపోవడం జరిగిందని తెలిపారు. చనిపోయిన తర్వాత ఆమె శవం ఇవ్వాలంటే తల్లి కావాలని చెప్పడంతో తల్లిని రాజశేఖర్ రెడ్డి వారి బంధువులు కారులో ఆమెను కర్నూలుకు తీసుకువెళ్లి ఆమె శవము అంబులెన్స్‌కు తో పాటు పోలీసులు బందోబస్తు మధ్య కర్నూల్ నుంచి శాంతినగర్, ఐజ అక్కడి నుంచి బిజ్వారంకు దొడ్డిదారిలో తీసుకువచ్చి రాత్రంతా పోలీసులు ఇంటి చుట్టుముట్టు కాపలా కాశారు అన్నారు. ఉదయము అంతేక్రియల వరకు ఉండి వెళ్లారని తెలిపారు. అయితే అమ్మాయి చనిపోయిన వెంటనే రెడ్లు తల్లితో 13 లక్షల 50 వేలు ఇస్తామని మీద ఎలాంటి కేసు పెట్టవద్దని ఒప్పందం చేసుకొనరని తెలిపారు. కేవలం మట్టి ఖర్చులకు 50 వేలు మాత్రమే ఇచ్చారని 13 లక్షలు ఇవ్వలేదు అని అమ్మాయి తల్లి చెప్పటం జరిగిందన్నారు. ఈ డబ్బులు మాకు అవసరం లేదని, మా అమ్మాయి లాగా ఇతరులు పిల్లలకు ఇలాంటి ఇబ్బంది రాకుండగా చట్టం ప్రకారం రాజశేఖర్ రెడ్డి పై చర్య తీసుకోవాలని, మా ముందు విచారణలో చెప్పిందని ఆయన తెలిపారు. అదే విధంగానే వాస్తవానికి గద్వాలలోని రాజశేఖర్ రెడ్డి ఇంటిలో పనిచేసిందని. బంగారం పోయింది గద్వాలోని అయితే కంప్లైంట్ మాత్రం మల్దకల్ స్టేషన్లో ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మల్దకల్ పోలీసులు తమ పరిధిలో రాణి కేసును ఎలా స్వీకరి స్తారన్నారు. అందులో ఒక మహిళా అమ్మాయిని పోలీస్ స్టేషన్కు తీసుకుపోయేటప్పుడు 41 యాక్ట్ ప్రకారము నోటీస్ ఇవ్వాలన్నారు. ఆలా ఇవ్వలేదు పైగా, మహిళా పోలీసులు లేకుండా విచారణ చేయడం చట్ట విరుద్దం అన్నారు. కావున మల్దకల్ ఎస్సైతో పాటు, రాజశేఖర్ రెడ్డి పై హత్యా నేరము నమోదు చేస్తూ బాల కార్మిక చట్టం ప్రకారము కూడా కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని చెప్పి పౌర హక్కులు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా మల్దకల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అక్కడ విచారించగా ఏఎస్ఐ మాకు తెలియదు సార్ అని సమాధానం చెబుతూ మళ్లీ మీ స్టేషన్ నుంచి పోలీస్ లు వెళ్లింది మీకు తెలియదా? అని అడిగితే సమాధానం ఇవ్వడం లేదన్నారు. గద్వాలలో ఉన్నటువంటి లేబర్ అధికారి గాని లేదా ప్రభుత్వ అధికారులు గానీ వవారి కుటుంబాన్ని సందర్శించిన దాఖలాలు లేవన్నారు. రాజకీయ పార్టీలు కూడా సందర్శించిన దాఖలాలు లేవు కాబట్టి మేము వారి కుటుంబానికి న్యాయం జరగకపోతే మళ్లీ గద్వాల కలెక్టర్‌కు, ఎస్పీకు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేస్తామన్నారు. అవసరమైతే మానవ హక్కుల కోర్టులో కేసే వేస్తామని కూడా ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎండిసుభాన్, జిల్లా కార్యదర్శి జక్కా బాలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మహదేవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.బాలయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్, ఈ నిజనిర్ధానంలో పాల్గొనడం జరిగిందన్నారు.



బిజ్వారం గ్రామంలో విచారణ చేపట్టిన రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, సుభాన్

## అధికారంలో ఉన్నామా ప్రతిపక్షంలో ఉన్నామా కార్యకర్తల ఆవేదన...

### ఎమ్మెల్యే ఆదేశాల మేరకే పని చేయాలి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి సూచన...

**ఆత్మకూరు అక్టోబరు 27 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నప్పటికీ మఖ్తల్ నియోజకవర్గంలోని అమరచింత,ఆత్మకూరు మండలాలలో మాత్రం అధికారంలో ఉన్నామా లేక ప్రతిపక్షంలో ఉన్నామా మనము అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు శనివారం రాత్రి ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కొనసాగి కార్యకర్తలు విస్తృతంగా పనులు చేసుకుంటున్న తరుణంలో నియోజకవర్గంలోని అమరచింత,ఆత్మకూరు మండలాల్లో మాత్రం తమకు ఏ మాత్రం ప్రభుత్వ అధికారుల నుండి సహాయ సహకారాలు అందడం లేదంటూ పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడమే కొనసాగుతుంది కానీ పందాలు నిర్వహించుకోవడంలో మాత్రం ఏ మాత్రం అధికారుల సహకారం లేకపోవడం చేత గడిచిన పది సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి కూడా కొన్ని పనులు చేసుకోగలిగామని ప్రస్తుతం అధికారంలో ఉన్నమని అనుకుంటున్నప్పటికి పనులు నిర్వహించుకోకపోవడం పట్ల ప్రజల్లో చులకన భావం ఏర్పడి తమ రాజకీయ ఉనికే ప్రమాదకరంగా మారిందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి మఖ్తల్ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకే కార్యకర్తలు నడుచుకోవాలని మఖ్తల్ నియోజకవర్గం నాయకులు నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కార్యర్తలకు సర్ది చెప్పారు. గత ఆరు నెలలుగా అమరచింత ఆత్మకూరు మండలాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో గ్రూపులుగా ఏర్పడి పార్టీకి నష్టం జరుగుతున్న విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించాలని పలువురు కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సూచించారు.ఒకానొక సందర్భంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి స్థానిక ద్వితీయ శ్రేణి నాయకత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇప్పటికప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన నేపథ్యంలో అమరచింత ఆత్మకూరు మండలాల్లో పార్టీ విజయానికి ఏ మాత్రం మనకు సహకారం అందించగలరు ద్వితీయ శ్రేణి నాయకులు మరణం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఒకరే ఉంటారని అలాకాకుండా ఎవరికి తోచిన విధంగా వారు గ్రుపులు ఏర్పాటు చేసుకుంటూ ముఠా నాయకుల పంచన చేరిన పక్షంలో పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం తధ్యమని హెచ్చరించినట్లుగా తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నప్పటికీ ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కనీసం అద్దె చెల్లించలేని స్థితిలో ఉండడం తమను ఎంతో ఆవేదనకు గురి చేస్తుందని మండలానికి చెందిన పలువురు నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ముందు వాపోడం విశేషం ముఖ్యంగా పట్టణంలోని కళ్ళు వ్యాపారం నిర్వహిస్తున్న ముఖ్య నాయకులు పార్టీ కోసం ఏ మాత్రం పనిచేయకుండా సొంత లాభాల కోసం పార్టీని గ్రూపులుగా విభజించి పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారంటూ ప్రశాంత్ కుమార్ రెడ్డి ముందు మండలానికి చెందిన పలువురు నాయకులు వాపోయినట్లుగా తెలిసింది. పట్టణంలోని కొందరు వ్యాపారస్తులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న వారి పట్ల పార్టీ అధిష్టానం ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉందని ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రశాంత్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు సూచించినట్లుగా తెలిసింది. ఏది ఏమైనప్పటికి మఖ్తల్ నియోజకవర్గంలోని ఉమ్మడి ఆత్మకూరు మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా అన్ని గ్రూపులుగా కలిసి పని చేసేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలకు సూచించినట్లుగా తెలిపారు.

## ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు పెద్దపీట వేస్తోంది:ఎమ్మెల్యే

**కల్వకుర్తి, అక్టోబరు 27ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యతో పాటు క్రీడా రంగానికి పెద్దపీట వేసి ప్రొత్సహిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మహాత్మాజ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ మరియు స్పోర్ట్స్ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని సంపాదించాలని, సంపాదించిన జ్ఞానాన్ని ఉపయోగించుకొని అంచెలంచెలుగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచే ప్రతి విద్యార్థి పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. విద్యార్థులు విద్యలో ప్రతిభను కనబరిస్తే గొప్ప అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి విద్యార్థినులు కృషి చేయాలన్నారు. కష్టపడి చదివితే మీ లక్ష్యాలను అందుకోవచ్చునన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల గురువుల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేకు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## శిక్షణ పర్యటనలో భాగంగా గుర్తుగా మొక్కలు నాటిన అధికారులు

**ఇటిక్యాల,అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఐదుగురు హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కేంద్రం నుండి జోగులాంబ జిల్లాకు 25మంది శిక్షణ అధికారులు ఐదు మండలాలలోని ఒక్కో గ్రామానికి కేటాయించారు. శిక్షణ అధికారులు ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును ఇతర అధికారులను కలిశారు. ఇటిక్యాల మండలానికి కేటాయించిన ఐదుగురు శిక్షణాధికారులు మండల ప్రజలను కోదండపురం గ్రామానికి 21వ తేదీన సాయంత్రం చేరుకున్నారు. 22,23 తేదీలలో గ్రామస్థాయిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు ఆరోగ్య కేంద్రం వంటివి పరిశీలించారు. నాలుగవ రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారిని ఎంపిడో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతకం మండల పరిషత్ సమావేశ హాలులో ఆయా శాఖల అధికారులతో కూడా సమీక్షించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 5గురు శిక్షణ అధికారులు లోకేష్ యాదవ్, నికిత యాదవ్, డింపల్ యాదవ్, బసవరాజు వాలికర్, ఇంద్రజిత్ సిరా, శిక్షణ అధికారులు శిక్షణ పర్యటనలో గుర్తుగా ఒక్కొక్క శిక్షణ అధికారి ఒక్క మొక్కను స్థానిక ఎంపిడిఓ మహ్మద్ హాజార్ మొహియుద్దిన్, తహసిల్దార్ నరెందర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో కలసి వారు గుర్తుగా మొక్కలు నాటారు.



ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన శిక్షణ అధికారులు

## స్వార్థం లేని కులం మాల కులం...

### -మాలలంటేనే నిజాయితీకి మారు పేరు...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త:**మాలలంటేనే నిజాయితీకి మారు పేరని, దేశంలో స్వార్థం లేని కులం ఏదైన ఉందంటే అది మాల కులమని చెన్నూరి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, అచ్చంపేట ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ మైదానంలో మాల మహనాడు మహాగర్జనకార్యక్రమానికి చెన్నూరి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, అచ్చంపేట ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలతో పాటు పలువురు వక్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదగది మతి భ్రమించిందని, నేడు అన్నదమ్ముల వలె కలిసి ఉన్న మాల మాదిగల మధ్య రిజ ర్వేషన్ల పేరుతో చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల జాతిలో ఉన్న చైతన్యం వేరే ఏ కులంలో లేదని, అంబేద్కర్ లేకపోతే రిజర్వేషన్లు వర్తించేవా అని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఒక జాతి, ఒక కులంతో పోల్చడం సరికాదన్నారు. ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని, మాల జాతి మొత్తం ఐక్యమై మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. అంతకు ముందు బాబా సాహెబ్‌తో పలువురు ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు కందుకూరి కృష్ణయ్య, మాల వ్యవస్థాపక అధ్యక్షులు ముచ్వల వెంకట్రావ్, ఎమ్మెల్యేలు రాజేందర్‌గౌతం, నాగరాజు, నాయకులు చెన్నయ్య, మల్లెపల్లి లక్ష్మయ్య, రేంజర్ల రాజేష్ తదితరులు ఉన్నారు.



పూలమాలలు వేసి నివాళులరిస్తున్న దృశ్యం

## సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పని చేస్తున్న గోపాలమిత్రల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతి పత్రం అందజేశారు. గోపాలమిత్రలను పశు వైద్యశాఖలో విలీనం చేయడంతో పాటు రూ. 25 వేల కనీస వేతనం అందించేలా చూడాలని వారు కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మశప్ప, రాములు, రవి, నర్సింలు, రామకృష్ణ, నాగప్ప, తిరుమలేశప్ప, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా టియుడబ్ల్యుజె (ఐజేయు)

## అధ్యక్షుడిగా నారాయణరెడ్డి ఎంపిక

**నారాయణపేట టౌన్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కోయిల్‌కొండ నారాయణరెడ్డిని శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా ప్రథమ మహాసభలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా నారాయణరెడ్డిని జర్నలిస్టు సంఘం నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈఎన్‌టి ఆసుపత్రిని

## ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్



ఈఎన్‌టి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 27 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఈఎన్‌టి ఆసుపత్రిని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో వైద్య రంగంలో ఈఎన్‌టి విభా గంలో లోటు ఉందన్నారు. జిల్లా కేంద్రంలో డా. చింతా అమృత్ ఏర్పాటుచేయడం ఎంతో అబినందనీయమన్నారు. కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, మారుతితోబాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# చేతి వృత్తులను ప్రోత్సహించేందుకే విశ్వకర్మయోజన

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



కమ్యూనిటీహాల్ పనులను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ముషీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కాలక్రమేణా కనుమరుగవుతున్న చేతి వృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకే ప్రధాని మోదీ విశ్వకర్మయోజన పేరుతో చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కవాడిగూడ లోని దోభీఘాట్‌లో 26 లక్షల పార్లమెంట్ నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్‌కు ఆయన స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతోకలసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మయోజన ద్వారా కోట్లాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లో అనేక సంవత్సరాలుగా దోభీఘాట్లు ఏర్పాటు చేయటం, దోభీఘాట్ల వద్ద మౌలిక వసతులు కల్పించటం చేస్తున్నానని, అందులో భాగంగా ట్యాంక్‌బండ్ కింద రజక సంఘం ఆధ్వర్యంలో ఉన్న దోభీఘాట్‌లో కమ్యూనిటీ హాల్, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. చేతి వృత్తులు చేసుకునే వారికి మోదీ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే రోజుల్లో వేలాది మందికి నైపుణ్య శిక్షణ, పరికరాలు అందించటమే కాకుండా ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నరసింహ, బీజేపీ నాయకులు పూసరాజు, రమేష్‌రాం, వెంకటేష్, సలంద్రి శ్రీనివాసయాదవ్, కవాడిగూడ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్‌బాబు, ప్రభాకర్ గంగపుత్ర, పరిమళ కుమార్, బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**సైఫాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేశంలో అవినీతి, అక్రమాలు అంతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌లు లేక వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన రోజును, పరిరక్షణ కమిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధానకార్యదర్శి చంటి ముదిరాజ్ అధ్యక్షత వహించారు. శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఐ కార్యాలయంలో తక్షణమే కమిషనర్లను నియమించాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని, వేలాది మంది కార్యకర్తలతో ఆర్టిఐ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటిముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలచేత ఎన్నుకోబడిన రాజకీయ నాయకులను వారి సంపదను సమాచార హక్కు చట్టం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమిటీ మహిళా అధ్యక్షురాలు సూర శ్రవంతి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లం వెంకటేశం, కార్యదర్శి గుండెల రాయుడు, సినిమా హీరో కిరణ్, ఫిలిం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జివిఆర్, బిజెవైఎం నాయకుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా సదర్ ఉత్సవాలు

**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త**

నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం సదర్ ఉత్సవాలు ప్రారంభించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందంగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు, యాదవుల నృత్యాలతో, బ్యాండ్‌మేళాలతో ధర్నాచౌక్ దద్దరిల్లింది. ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షులు ఎస్.రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్‌నేత మైనంపల్లి హనుమంతరావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, నటుడు రాహుల్ సిప్లిగంజ్ భారీగా ప్రజలు హాజరయ్యారు. ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ కోరిక మేరకు వేదికపై సిఎం రేవంత్‌రెడ్డి స్టెప్పులేశారు.

# 'టెక్నాలజీ టెక్నిక్, ట్రైబలజీ'లపై ఆర్థోపెడిక్ సర్జన్‌ల సదస్సు




టెక్నాలజీ టెక్నిక్, ట్రైబలజీ అంశాలపై సదస్సు నిర్వహించిన దృశ్యం

**హైదరాబాద్ అక్టోబరు 27 ప్రభాతవార్త:** టెక్నాలజీ టెక్నిక్, ట్రైబలజీ అంశాలపై ఆర్థోపెడిక్ సర్జన్‌లకు అవగాహన కల్పిస్తూ రెండు రోజుల సదస్సు ఆదివారం బంజారాహిల్స్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో జరిగింది. ఇదే సందర్భంగా ప్లస్ ఆర్థోపెడిక్, ప్లస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ప్రస్తుతం ఉన్న కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, ఆధునిక ఇంప్లాట్స్ అనే అంశంపై సదస్సులో చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, కిమ్స్, సన్‌షైన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎవి.గురువారెడ్డి, చెన్నై సిన్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ పి.సూర్య నారాయణ సదస్సును ప్రారంభించారు. సదస్సులో జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలో సిరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సిరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల రోగికి ఇన్‌ఫెక్షన్‌లు తగ్గడం, పాలివెర్ తగ్గి ఇంప్లాంట్ లైఫ్‌టైమ్ పెరగడం వంటి ఎన్నో ఉపయోగాలున్నానే విషయాలను వివరించారు. విదేశాల నుంచి ఫ్యాకల్టీలు, జర్మనికి చెందిన వాగ్నర్, స్విట్జర్‌లాండ్‌కు చెందిన మార్టిన్ జిమర్మన్న, మలేషియా కుచెందిన ఇజాన్ ఇంబ్రహీం, శ్రీలంకకు చెందిన డాక్టర్ చందన పాల్గొని ఇంప్లాంట్ టెక్నాలజీలో వస్తున్న మార్పులు, ప్రయోజనాలు వాటి ఉపయోగించి శస్త్ర చికిత్సలు చేయడం వల్ల రోగికి కలిగే లాభాలు వివరించారు. గురువారెడ్డి మాట్లాడుతూ యువ డాక్టర్లు ఒపిడికి వచ్చే రోగుల సమస్యలను ఖచ్చితంగా తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఆర్థోపెడిక్ సర్జన్‌లు డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ అవతార్ సింగ్‌లు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆర్థోపెడిక్ సర్జన్‌లు చేసిన ప్రెజెంటేషన్‌లపై సదస్సులో చర్చించి రోగికి మరింత మెరుగైన విధంగా చికిత్సలు ఎలాచేయాలనే అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. దాదాపు వందమందికిపైగా ఆర్థోపెడిక్ సర్జన్‌లు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో భద్రత డొల్ల !

* ఇరుకు గదుల్లో పలు ప్రైవేట్ దవాఖానాలు
* ఇష్టారాజ్యంగా వైద్య చికిత్సలు
* తనిఖీలను విస్మరించిన అధికారులు
* నిబంధనలకు విరుద్ధంగా భవనాలు




**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త**

వైద్యరంగం వ్యాపారంగా మారింది. కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేర్లతో ప్రైవేటు ఆసుపత్రులు వెలుస్తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. నగరంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రిలో రోగుల భద్రత ప్రశ్నార్థకమే అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది క్రితం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో మెజారిటీ ఆస్పత్రిలో అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం వసతులు లేవని తనిఖీ బృందాలు గుర్తించి నోటీసులు జారీ చేశాయి. ఆ తర్వాత రాజకీయ జోక్యం కారణంగా ఆయా ఆస్పత్రులపై చర్యలు నిలిచిపోయాయి.

**అల్లోపతి వైద్యులుగా చలామణి...**

హైదరాబాద్ జిల్లా పరిధిలో ప్రభుత్వ గుర్తింపు ఆస్పత్రులు 2,500 ఉండగా, 241 ఆస్పత్రులకు ఎలాంటి గుర్తింపులేదు. వీటికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నోటీసులు సైతం జారీ చేశారు. రంగారెడ్డి జిల్లాలో సుమారు 2700 ప్రైవేట్ దవాఖానాలు ఉండగా, వీటిలో 600కు పైగా ఆస్పత్రులకు ఎటువంటి గుర్తింపు లేదు. ఇరుకు గదులు, అపార్ట్‌మెంట్లలోని ప్లాట్లను అద్దెకుతీసుకుని యాజమాన్యాలు ఆస్పత్రులను నిర్వహిస్తున్నాయి. కొన్ని ఆస్పత్రులు ఆయుర్వేద వైద్యులు, ఆర్‌ఎంపీల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఎమర్జెన్సీ విభాగాల్లో మెజార్టీ వైద్యులు ఆయుర్వేద వైద్యులే. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తనిఖీల్లోనూ ఇదే అంశం బయటపడింది. తక్కువ వేతనాలకు పని చేస్తుండటంతో యాజమాన్యాలు కూడా వీరితోనే కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారులు తాత్కాలికంగా తనిఖీలు చేయడం, వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిపాటిగా మారింది.

**మార్గదర్శకాలపై పట్టింపేదీ ?**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రతీ ఆస్పత్రికి ఫైర్ సేఫ్టీ అనుమతి తప్పనిసరి, ఆస్పత్రి ఆవరణలో ఫైర్ ఇంజిన్ చుట్టూ తిరిగే విధంగా రోడ్డు ఉండాలి. బహుళ అంతస్తుల భవనం ఎత్తును బట్టి రెండు గేట్లను ఏర్పాటు చేయాలి. ఏటా మాక్ డ్రిల్ నిర్వహించి ఆస్పత్రి సిబ్బందికి ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పించాలి. ఆస్పత్రి యాజమాన్యం ఒక్క బెడ్‌తో చికిత్స అందించినా.. ఆ భవనానికి అగ్నిమాపక శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం అగ్నిమాపక శాఖ అధికారులు ఆస్పత్రిని తనిఖీ చేసి అన్ని సవ్యంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాతే నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) జారీ చేయాలి. కానీ జిల్లాలో ఏ ఒక్క ఆస్పత్రి కూడా నిబంధనల మేరకు లేదు. అగ్నిమాపక శాఖ అధికారులు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఎన్ఓసీలు జారీ చేస్తున్నారు.

**ఎన్ఒసి తప్పనిసరి...**

15 మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తులో భవనం ఉంటే విధిగా జీహెచ్‌ఎంసీ, ఆయా మున్సిపాలిటీల నుంచి భవన నిర్మాణ అనుమతులతో పాటు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందాలి. అగ్నిమాపకశాఖ నుంచి ఎన్ఓసి తీసుకోవాలి. కోట్లాది రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మిస్తున్న ఆస్పత్రులు ప్రమాదాల నియంత్రణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.

**నిర్వహణ గాలికి...**

ప్రతి గదిలోకి వెలుతురు ఉండేలా ఆస్పత్రిని నిర్మించాలి. ప్రమాదాలు నివారించే అన్ని ఉపకరణాలు కొనుగోలు చేయాలి. ఆపత్కాలంలో రోగులు త్వరగా బయటపడేందుకు అనువైన మెట్లు, లిఫ్ట్‌లు ఉండాలి. ఆటోమెటిక్ స్ప్రింక్లర్స్ సిస్టం, స్మోక్ డిటెక్షన్, వైట్ రైర్, మాన్యువల్ ఆపరేటింగ్ అలారం, టెర్రస్ ట్యాంక్, అండర్ గ్రౌండ్ వాటర్ స్టోరేజీ ట్యాంక్, ఎలక్ట్రికల్ జాకీ పంపులు అందుబాటులో ఉంచాలి. కానీ మెజార్టీ ఆస్పత్రిలు వీటిని ఏర్పాటు చేయడంలేదు. సమకూర్చిన ఆస్పత్రిలు కూడా ఆ తర్వాత నిర్వహణ గాలికొదిలేస్తున్నాయి.

**మ్యాక్‌డ్రిల్ చేయించాలి...**

మూడు నెలలకోసారి అగ్నిమాపక సిబ్బంది సహాయంతో ఆస్పత్రిలో ఎనాక్యుయేషన్ డ్రిల్ (ప్రమాదం జరిగినప్పుడు రోగులను బయటికి తరలించే ప్రక్రియ) నిర్వహించాలి. వంటగది, క్యాంటిన్, ఆస్పత్రి భవనంలో కాకుండా వేరేచోట ఏర్పాటుచేయాలి. కానీ మెజార్టీ ఆస్పత్రిలు సెల్లార్లలోనే వంటగదులు, ఇన్‌పేషంట్ ఫార్మసీ గోదాంలు, క్యాంటిన్ సహా కీలకమైన డయాగ్నోస్టిక్ (ఎక్స్ రే, సీటీ, ఎంఆర్ఐ, రక్తనిధి కేంద్రం, రక్త, మూత్ర పరీక్షలకు సంబంధించిన ల్యాబ్) సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి.

భవనంలో అంతస్తుల వారీగా కంపార్ట్‌మెంట్స్ ఏర్పాటు చేసి, ఒక బ్లాక్ నుంచి మరో బ్లాక్‌కు మంటలు వ్యాపించకుండా చూడాలి. ఆస్పత్రిలో వాడే గ్యాస్ నిల్వ చేయడంలో జాగ్రత్త వహించాలి. అత్యవసర ద్వారాలను తాళాలు వేయకూడదు. బయటికి వెళ్లే మార్గాలపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఫర్నిచర్, ఇతర వ్యర్థాలను ఆస్పత్రి ఆవరణలో నిల్వ చేయకూడదు. ఎలక్ట్రికల్, ఏసీ, ఇతర విద్యుత్ ఉపకరణాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

**నిజాంపేట, అక్టోబరు 27 ప్రభాతార్త :** హైదరాబాద్‌లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో వివిధజిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ వ్యవహరించగా ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్‌లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా రవి, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోవడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆటోను ఢీకొట్టిన కారు

## ముగ్గురికి స్వల్ప గాయాలు

**గచ్చిబౌలి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** గచ్చిబౌలిలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. అతివేగంగా దూసుకు వచ్చిన కారు బస్సును ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించి ముందు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. అనంతరం డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టడంతో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... రాజేంద్రనగర్ అసద్‌నగర్‌కు చెందిన ఇస్మాయిల్(40) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆదివారం ఉదయం ఆటో (టిఎస్12 యుఈ0308)లో ఇద్దరు ప్రయాణికులను తీసుకొని మణికొండ నుంచి లింగంపల్లికి బయలుదేరాడు. మరమధ్యలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందుకు వచ్చిన తరువాత వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఇస్మాయిల్ ఆటోను ఢీకొట్టింది. రాహుల్, శ్రీకాంత్‌రెడ్డి, సందీప్, మరో వ్యక్తి కలిసి నలుగురు కారులో (టిఎస్34 ఎఫ్3881)లో గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వస్తూ హెచ్‌సియు గేటు ముందున్న బస్సును ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించి ఆటోను ఢీకొట్టారు. అనంతరం ఢివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా, ఆటో ధ్వంసమైంది. మరోవవైపు కారులో మద్యం సీసాలు లభించడంతో మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చోటుచేసుకుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని కారులో ఉన్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇంటినుంచి వెళ్లిన ఆటోడ్రైవర్ మృతి

**ముషీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఇంటి నుండి వెళ్లిపోయిన ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ రాజు కథనం ప్రకారం...బోయినపల్లిలో నివసించే కిరణ్ కుమార్ ఆటో నడుపుతూ ఉండేవాడు. కొంత కాలం నుండి మధుమేహం వ్యాధితో బాధపడుతున్న కిరణ్‌కుమార్ కాలుకు ఇన్‌ఫెక్షన్ రావటంతో కాలు తీసివేశారు. కాలు తీసివేయటంతో మానసికంగా కృంగిపోయిన కిరణ్ మద్యానికి బానిసై భార్య రజితతో తరచుగా గొడవ పడుతూ ఉండేవాడు. ఈనెల 23న భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిన కిరణ్ తిరిగి ఇంటికి రాలేదు. భర్త ఆచూకీ తెలియకపోవటంతో బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో రజిత ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీరా వద్ద ఆటోలో కిరణ్‌కుమార్ మృతి చెంది ఉన్నాడు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. కిరణ్‌కుమార్ మృతికి హార్ట్‌ఎటాక్ కారణం కావచ్చని భావిస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు కూలీలు అరెస్ట్

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండ గంజాయి వినియోగిస్తున్న ముగ్గురు కూలీలను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారినుంచి 200 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం...పాతబస్తీ బహదూర్‌పుర ప్రాంతానికి చెందిన షేక్ ముస్రఫ్ యాసిన్ (23) వృత్తి రీత్యా క్యాటరింగ్. ఝార్ఖాండ్‌కు చెందిన ఇబ్రాయిల్ అన్సారీ (20) కాటేదన్‌లో నివాసం ఉంటున్నాడు. మహారాష్ట్ర నివాసి మంజార్ మహఫూజ్ సయ్యద్ (35) బాలాపూర్‌లో ఉంటున్నాడు. ఈ ముగ్గురు కలిసి లేబర్‌గా పనిచేస్తున్నారు. కాటేదన్‌లో గుట్టుచప్పుడుకాకుండ ముగ్గురు కూలీలు కలిసి గంజాయిని వినియోగిస్తున్నట్లు సమాచారం అందటంలో రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కలిసి ఆదివారం తెల్లవార జామున దాడి చేశారు. ముగ్గురు కూలీలను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారినుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి మందిరం ట్రస్టీ శశికళ

### దీపావళి మహోత్సవాలకు రావాలంటూ

# సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

**చార్మినార్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో ఎంతో వైభవంగా జరగనున్న దీపావళీ మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి మందిరం ట్రస్టీ శశికళ ఆహ్వాన పత్రిక అందజేశారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరం ట్రస్టీ శశికళతో పాటు పలువురు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న దీపావళీ మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళీ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మందిరం ట్రస్టీ శశికళ మాట్లాడుతూ భక్తులకు అమ్మవారి ఖజానాను 31వ తేదీన పంపిణీ చేయనున్నామని తెలిపారు.

### నేడు సెట్విన్ కార్యాలయాన్ని సందర్శించనున్న

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**చార్మినార్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ దారుషిఫా పురానీహవేలీలో ఉన్న సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని ఈ నెల 28వ తేదీన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించనున్నారు. సెట్విన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 11.30 గంటలు జరిగే సమావేశంలో సెట్విన్‌కు సంబంధించిన కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించనున్నారు. సమావేశంలో సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిదర్ రెడ్డితో పాటు పలువురు సెట్విన్ అధికారులు పాల్గొంటున్నారు.

# కూరగాయల మార్కెట్‌తో వాహనదారుల ఇక్కట్లు

## బ్రిడ్జికి ఇరువైపులా షాపుల ఏర్పాటుతో ట్రాఫిక్ జాం



ఫతేనగర్ లింక్ రోడ్డుపై ఆదివారం మార్కెట్‌తో ట్రాఫిక్ జాం అయిన దృశ్యం

**బేగంపేట అక్టోబరు 27, ప్రభాతవార్త**

బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ఆదివారం వచ్చిందంటే చాలు వాహనదారులకు అగచాట్లు తప్పడం లేదు. బస్తీకి ఆనుకుని ఉన్న ఫతేనగర్ లింక్ రోడ్డుతో పాటు బస్తీ రోడ్లను సైతం ఆక్రమించి చిరు వ్యాపారులు ఆదివారం కూరగాయాల మార్కెట్ ఏర్పాటు చేస్తుండటంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జాం అవుతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీతో పాటు వడ్డెర బస్తీ, బ్రాహ్మణవాడీ, మాతాజీనగర్ తదితర బస్తీల ప్రజలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ట్రాఫిక్‌జాం అవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..

ఇదే ప్రాంతంలో రెండు ఆలయాలు ఉండటంతో భక్తులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ (పంజా గుట్ట) వద్ద ప్రారంభమైన ఫ్లై ఓవర్ బేగంపేట శ్రీకట్ట మైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం వద్ద కిందికి దిగుతుంది. దీంతో రాజ్‌భవన్, అమీర్‌పేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఇక్కడ కిందికి దిగి ఫతేనగర్ బ్రిడ్జిపై నుంచి సనత్‌నగర్, బాలానగర్, కూకట్ పల్లి తదితర ప్రాంతాలకు వెళుతుంటాయి. ఇదే ప్రాంతంలో అటు ఫతేనగర్ నుంచి వచ్చే వాహనాలు, ఇటు సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఫతేనగర్ బ్రిడ్జి పైన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసుకునే వ్యాపారులు రోజు రోజుకు బ్రిడ్జికి రెండు వైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తుండటం, వారి వద్ద కొనేందుకు వచ్చిన వారు అక్కడే నిలబడి కొనుగోలు చేస్తుండటంతో వాహనదారుల రాకపోకలకు అంతరాయంగా మారుతుందని వాహనదారులు, పై బస్తీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా కూరగాయాలు తీసుకుని వచ్చిన వాహనాలను సైతం దుకాణదారులు అక్కడే పార్కింగ్ చేస్తుండటంతో మరింత ఇబ్బందిగా మారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక సోమవారం మొదలు కొని ఆదివారం వరకు ఈ రోడ్డులో బేగంపేట బస్తీ ని ఆను కుని ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించిన వాహనా లను సైతం ఈ బ్రిడ్జిని కబ్జా చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి ఉంచుతుండటం తమకు ట్రాఫిక్ ఇబ్బందులు తెచ్చిపెడుతుందని పై బస్తీల వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పాఠశాలకు పార్కింగ్ ఉన్నా వాహనాలను లోపలికి అనుమతించక పోవడంతోనే పాఠశాలకు వచ్చే విధ్యార్థుల వాహనాలను రోడ్లపైన పార్కింగ్ చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఫతేనగర్ బ్రిడ్జిపైన నోపార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసినా వాహనదారులు మాత్రం బ్రిడ్జిపైన రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తున్నారని, అలాగే బ్రిడ్జి కింద పార్కింగ్ చేస్తున్నారని, ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని, తమకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పై బస్తీల ప్రజలు కోరుతున్నారు. మార్కెట్ లో జేబు దొంగలు, మొబైల్ దొంగలు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారని, గతంలో పలుమార్లు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో కూరగాయాలు కొనేందుకు వెళ్లిన సమయంలో తమ మొబైల్స్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదులు కూడా చేసినట్లు ప్రజలు ఆరోపించారు. మార్కెట్ జరుగుతున్న రోజు ఈ ప్రాంతంలో పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.